ఆశా కార్యకర్తల పోస్టులకు నోటిఫికేషన్ జారీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలో ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. అనపర్తి-3, బిక్కవోలు-1, రంగంపేట-2, రాజమహేంద్రవరం రూరల్-4, కడియం-3, రాజానగరం-2, కోరుకొండ-2, సీతానగరంం 2, గోకవరం-1, దేవరపల్లి-3, నల్లజర్ల-2, తాళ్ళపూడి-1, కొవ్వూరు రూరల్-1, చాగల్లు-1, పెరవలి-1, ఉండ్రాజవరం-1, మండలాల్లో 30 ఆశా కార్యకర్తలు పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ నెల 28 నుంచి జులై 5వరకూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ, అర్హతలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో లేదా, www.eastgodavari.nic.inలో పొందుపరిచాన్నారు.

అమెరికా సామ్రాజ్యవాదమే అసలైన ముప్పు

- సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్
- అమెరికా,ఇజ్రాయిల్ యుద్ధోన్మాద విధానాలపై వామపక్షాల నిరసన

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రపంచానికి అసలైన ముప్పు అమెరికా సామ్రాజ్యవాదం వల్లే వాటిల్లుతుందని సిపిఎం కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. యుద్ధాలు, విధ్వంసం, లూటీ ఇవే అమెరికా సామ్రాజ్యవాదుల పాలసీ అని విమర్శించారు. సిపిఎం, సిపిఐ, న్యూ డెమోక్రసీ సహా ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం శ్యామల సెంటర్‌లో అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద విధానాలను ఖండిస్తూ శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో పెద్ద సంఖ్యలో వామపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడారు. ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై విరుచుకుపడి వేలాది మంది నిరాపరాధులను హతమార్చిందన్నారు. ఇది ఖచ్చితంగా యుద్ధ నేరమేనన్నారు. చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు బాంబుల వర్షంలో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దమనకాండకు అమెరికా సంపూర్ణ మద్దతు ఇస్తోందన్నారు. ఇది అంతర్జాతీయ శాంతికి, మానవీయ విలువలకు విరుద్ధమన్నారు. అమెరికా కేవలం ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చేంతటితో ఆగలేదని, ఇటీవల ఇరాన్‌పై సైనిక దాడులు చేస్తూ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతను పెంచుతోందన్నారు. ఇరాన్‌పై డ్రోన్ల దాడులు, బాంబుల దాడులు చేసి ఆ దేశ సార్వభౌమత్వాన్ని కుదించాలనే కుట్రలు చేసిందన్నారు. ఇలా మిడిల్ ఈస్ట్ మొత్తం అశాంతికి, యుద్ధ భూతానికి నిలయంగా మార్చుతోందన్నారు. చమురు ఇతర వ్యూహాత్మక సంపదల కోసం అమెరికా ఇక్కడ రక్తపాతానికి కారణమవుతోందన్నారు. ఇదంతా ఆయుధ పరిశ్రమలు, పెట్టుబడిదారీ దోపిడీ కోసం జరుగుతున్న దమనకాండ అని ఆయన విమర్శించారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని వామపక్షాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాలస్తీనా ప్రజల స్వాతంత్ర్యం, ఆత్మగౌరవం, ఇరాన్ ప్రజల సార్వభౌమత్వానికి మద్దతు ఇస్తామన్నారు. ఈ దమనకాండలకు భారత ప్రభుత్వం అంతర్లీనంగా మద్దతు ఇచ్చే విధంగా అమెరికా ఇజ్రాయిల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాలు పెట్టుకోవడం మానుకోవాలన్నారు. భారత్ ప్రభుత్వం పాలస్తీనా ఇరాన్ పక్షాన స్పష్టంగా, ధైర్యంగా నిలవాలన్నారు. అనంతరం సిపిఐ, న్యూ డెమోక్రసీ, ఇతర వామపక్ష నాయకులు నల్లా రామారావు, జె.సూరిబాబు తదితరులు మాట్లాడారు. ఇజ్రాయిల్ దమనకాండ, అమెరికా దాడులు ఇవన్నీ పెట్టుబడిదారీ దోపిడీకి, ఆయుధ వ్యాపారం కోసమేనన్నారు. వీటిని నిలువరించాలంటే శక్తివంతమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలన్నారు. ప్రతి శాంతి కాముకుడు ఈ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా, పాలస్తీనా ఇరాన్ ప్రజల హక్కుల పక్షాన నిలవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు, బి పవన్, జిల్లా కమిటీ సభ్యులు కె.రామకృష్ణ, ఎం.సుందర్‌బాబు, ఐ.సుబ్రహ్మణ్యం, బివిఎన్.పూర్ణిమరాజు, ఎస్ఎస్.మూర్తి, కెఎస్‌వి.రామచంద్రరావు, సిపిఐ నాయకులు వి.కొండలరావు, కె.రాంబాబు, సప్పా రమణ, పి.లావణ్య, పి.త్రిమూర్తులు, టి.నాగేశ్వరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కోరాడ అప్పారావు, నగర నాయకులు నందమూరి దుర్గారావు, కోసూరు అప్పలరాజు, ఎస్.చక్రీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న వామపక్షాల నాయకులు

బిజెపి పాలనలో దేశం వెనుకబాటు

ఎపి పిసిసి ఛీఫ్ వైఎస్.షర్మిల

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పదకొండేళ్ల బిజెపి పాలనలతో దేశం వెనకబడిందని, రాష్ట్రాన్ని బిజెపి దారుణంగా మోసం చేసిందని ఎపి పిసిసి ఛీఫ్ వైఎస్.షర్మిల విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తత స్థాయి సమావేశం శుక్రవారం స్థానిక శ్రీకృష్ణ సాయి కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. విభజన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. రాష్ట్ర విభజన సమస్యలు మోడీకి పట్టడం లేదన్నారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఆయన యోగా చేసి వెళ్లిపోయారన్నారు. యోగాపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి మీద లేదన్నారు. రాష్ట్ర అవసరాలను పట్టించుకోవడం మానేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తున్న ద్రోహి మోడీ అన్నారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. 41 మీటర్ల ఎత్తు అంటే అది ప్రాజెక్ట్ కానే కాదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆశయాలు నెరవేరవని, పోలవరం ప్రాజెక్ట్ ప్రయోజనాలు దెబ్బతీస్తుంటే ఒక్క ఎంపీ కూడా మాట్లాడటం లేదన్నారు. అన్ని పార్టీలు మోడీకి గులాం గిరీ చేస్తున్నాయన్నారు. చంద్రబాబు, పవన్, జగన్ ముగ్గురూ మోడీకి ఊడిగం చేస్తున్నారన్నారు. 10 ఏళ్ల రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, రాజధానిని నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. విభజన హామీల్లో రాజధాని కేంద్రం నిర్మించి ఇవ్వాల్సి ఉందని, కాని రాజధానికి నిధులు కాకుండా అప్పులు ఇస్తున్నారన్నారు. ఇంత అన్యాయం చేస్తుంటే ప్రశ్నించే వారు ఒక్కరూ లేరన్నారు. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కావాల్సి ఉందన్నారు. విభజన హామీలు కాంగ్రెస్ అధికారంలోకొస్తేనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టామన్నారు. దీని కోసం రాష్ట్రంలో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ కార్యకర్త అభిప్రాయాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం అవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దేశానికి ప్రధానిగా రాహుల్ గాంధీ అవ్వాలని, దీని కోసం ప్రతి కార్యకర్తా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, పాలక్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టికె.విశ్వేశ్వరరెడ్డి, ఎఐసిసి జాయింట్ సెక్రటరీ పాలక్ వర్మ,సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ ఎంపీ జివి.హర్షకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుళ్ల మార్టిన్ లూథర్, ఎన్ఎస్ఎ నాయకులు అర్షద్, అరిగెల అరుణ్‌కుమారి, బాలేపల్లి మురళీధర్, మోతా శారద తదితరులు పాల్గొన్నారు.

పూలే అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకారం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిది

గోదావరి గట్టున పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సహకరిస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. రూ.4.23 కోట్లతో నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాలు మొదటి అంతస్తును ఎంపీతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. మిగిలిన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ఎ వాసు మాట్లాడారు నగరంలో ఎక్కువగా నివసించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను గత వైసిపి ప్రభుత్వం సచివాలయాలుగా మార్చిందన్నారు. కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ కమ్యూనిటీ హాళ్లను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. ఇందులో భాగంగానే పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలును నిర్మిస్తున్నామన్నారు. ఈ భవనంలో స్కిల్ డెవలప్‌మెంట్, లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బామ్ సెఫ్ నాయకుల సలహాలు సూచనలతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వీర్రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భవనం మొదటి అంతస్తును ప్రారంభిస్తున్న ఎంపీ, ఎంఎల్ఎ

ఎంపిడిఒను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి ఎంపిడిఒగా వచ్చిన ఎస్.వేణుగోపాల్‌రెడ్డిని టిడిపి నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. టిడిపి కొవ్వూరు నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు తిగిరిపల్లి గోపి, నాయకులు సిద్ద దుర్గారావు, మల్లెపూడి హనుమంతరావు, మల్లెపూడి బాపూజీరావు, కొడమంచిలి ప్రకాశం తదితరులు ఎంపిడిఒను కలిసిన వారిలో ఉన్నారు.

జిల్లాలో సరాసరిన 13.5 మిల్లీమీటర్ల వర్షపాతం

ప్రజాశక్తి- కొవ్వూరు

జిల్లాలో గడిచిన 24 గంటల్లో సరాసరిన 13.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గరిష్టంగా కోరుకొండలో 27.4 మిల్లీమీటర్ల వర్షం కురవగా కనిష్టంగా నల్లజర్లలో 1 మిల్లీమీటరు వర్షపాతం నమోదైంది. పెరవలి రాజమహేంద్ర వరం అర్బన్ మండలాల్లో 19.8, గోపాలపురంలో 19.6 సీతానగరంలో 18.6, రాజానగరంలో 18.2, గోకవరంలో 17.6, తాళ్లపూడిలో 16.6, చాగల్లులో, 16.4 రాజమహేంద్రవరం రూరల్‌లో 14.4, కొవ్వూరులో 14, దేవరపల్లిలో 8.2, కడియంలో 7.4, అనపర్తిలో 6.4 నిడదవోలులో 6.2 బిక్కవోలులో 2.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

సాహిత్యంపై మక్కువ పెంచుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రతి విద్యార్థీ చిన్నతనం నుంచి సాహిత్యంపై మక్కువ పెంచుకొని దేశభక్తి గేయాలు పాడడం అలవాటు చేసుకోవాలని పైడిమెట్ట ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు అన్నారు. వందేమాతరం గీత రచయిత బంకిం చంద్రచటర్జీ జయంతి సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో రచయిత చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ వందేమాతర గీతం ఎలా ఆవిర్భవించిందో స్వాతంత్ర్య సమరంలో ఈ గీతం ప్రజలను ఎలా చైతన్యపరిచిందో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పీజీలో ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాశక్తి - రాజానగరం

ఎపి పీజీ సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఆదికవి నన్నయ యూనివర్సిటీలో పీజీలో ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నామని విసి ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో యూనివర్సిటీ అడ్మిషన్స్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విసి శుక్రవారం ఆవిష్కరించారు. దీనికి సంబంధించిన వివరాలను విసి తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లలో ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల్లో పీజీ కోర్సులు అందిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఎక్కువ అనుబంధ కళాశాలలతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయంగా పేరొందిందని చెప్పారు. విశాలమైన ఆహ్లాదకరమైన విశ్వవిద్యాలయ ప్రాంగణం, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయం, మెన్ అండ్ ఉమెన్‌కు వసతి గృహాలు, వైఫై సౌకర్యం, హెల్త్ సెంటర్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, ఎన్ఎస్ఎస్, క్రీడా విభాగాలు వంటివి విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని వసతులతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ విశ్వవిద్యాలయంగా ఉమ్మడి గోదావరి జిల్లాలకు విద్యాప్రదాయినిగా నిలిచిందన్నారు. ఎఐసిటిఇ, నాక్ గుర్తింపులతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని విశ్వవిద్యాలయాన్ని విద్యా, పరిశోధన పరంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం క్యాంపస్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్‌లో ఎం.కామ్, ఎంఎ ఇంగ్లీషు, ఎంఎ ఎకనామిక్స్, ఎంఎ పొలిటికల్ సైన్స్, ఎంఎ సోషల్ వర్క్, ఎంఎ తెలుగు, ఎంబిఎ, ఎంబిఎ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, వన్ ఇయర్ డిప్లమా ఇన్ కూచిపూడి, వన్ ఇయర్ పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులు అందిస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఎంఎస్‌సి అనలిటికల్ కెమిస్ట్రీ, ఆక్వాకల్చర్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, బోటనీ, జియోలజీ పెట్రోలియం ఎక్స్‌ప్లోరేషన్, జియో ఇన్ఫర్మేటిక్స్, జియోఫిజిక్స్, అప్లైడ్ మ్యాథమెటిక్స్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, సైకాలజీ, జువాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, వన్ ఇయర్ డిప్లమా ఇన్ చైల్డ్ సైకాలజీ వంటి ఎంఎస్‌సి కోర్సులు అందిస్తున్నామని చెప్పారు. అలాగే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో బి.టెక్ సిఎస్‌సి, ఇసిఇ, ఇఇఇ., మెకనికల్, సివిల్ వంటి బిటెక్ కోర్సులు, ఎంసిఎ, ఎంటెక్ కోర్సులు అందిస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారు బి.ఇడి కోర్సును అందిస్తున్నారని, అలాగే మన ప్రాంతంలో నన్నయ విశ్వవిద్యాలయంలో మాత్రమే ఎంపిఇడి కోర్సు అందుబాటులో ఉందన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో ఎంఎ ఇంగ్లీషు, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎం.కామ్, ఎంఎస్సీ మ్యాథమెటిక్స్, ఎంబిఎ, ఎంసిఎ కోర్సులు అందిస్తున్నామని తెలిపారు. తాడేపల్లిగూడెంలోని నన్నయ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో ఎంఎస్‌సి అనలిటికల్ కెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎంబిఎ, బి.ఫార్మసి కోర్సులు అందిస్తున్నామని చెప్పారు. పైన పేర్కొన్న వివిధ కోర్సులకు సంబంధించి ప్రభుత్వం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారికి అడ్మిషన్ లభిస్తుందన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో భాగమైన రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలలో అడ్మిషన్ పొందిన అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వ రాయితీలు వర్తిస్తాయని తెలియజేశారు. కాబట్టి అర్హత, ఆశక్తి ఉన్న అభ్యర్థులు www.aknu.edu.in లేదా 7093008477 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అడ్మిషన్స్ ప్రక్రియను డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య పి.ఉమమహేశ్వరిదేవి, అసోసియేట్ డైరెక్టర్ డా.ఎన్.సజనారాజ్ నిర్వహిస్తారని తెలిపారు.

బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న విసి ప్రసన్నశ్రీ

సమస్యలను తెలిపితే పరిష్కరిస్తా : ఎంపిడిఒ

ప్రజాశక్తి - తాళ్లపూడి

నూతనంగా ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తానని ఎంపిడిఒ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నదేవరపేట గ్రామంలోని ప్రభుత్వ లేఅవుట్‌ను ఆయన క్షేత్రస్థాయిలో శుక్రవారం పరిశీలించారు. లబ్ధిదారులు మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తి గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచిచారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 945 మందికి ఈ లే అవుట్‌లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇప్పటి వరకూ 200 ఇళ్లు పూర్తయ్యాయి. కొన్ని వివిధ దశలలో నిర్మాణంలో ఉండగా, మరి కొంతమంది నిర్మాణాలు మొదలు పెట్టలేదని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి లబ్ధిదారులు తెలియజేసిన సమస్యలను చర్చించి అనంతరం ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్తామని ఎంపిడిఒ తెలిపారు.

రూడా ఛైర్మన్‌ను కలిసిన యువగళం నాయకులు

ప్రజాశక్తి - తాళ్లపూడి

రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరిని తాళ్లపూడి మండల యువగళం నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రతి రోజూ ఎక్కడో ఒకచోట అభివృద్ధి చేయాలనే ఆలోచనతత్వం కలిగిన మంచి వ్యక్తి బి.వి.ఆర్ అని యువగళం జిల్లా నాయకులు కాకర్ల సత్యేంద్ర అన్నారు. బివిఆర్‌ను కలిసిన వారిలో సత్యేంద్రతో పాటు మండలంలోని తాళ్లపూడి, తిరుగుడుమెట్ట, అన్నదేవరపేట, పోచవరం, బల్లిపాడు, పెద్దేవం గ్రామాలకు చెందిన యువగళం నాయకులున్నారు.

పుష్పగుచ్ఛం అందిస్తున్న యువగళం నాయకులు

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి-కడియం

వరి రైతులంతా వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించొచ్చని రాజమహేంద్రవరం ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు అన్నారు. శుక్రవారం కడియం మండల వ్యవసాయ అధికారి పద్మలత, జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ ఎస్.జయరామలక్ష్మితో కలిసి కడియం ఆవలోని వరి నారుమళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు పాటించాల్సిన యజమాన్య పద్ధతులు వివరించారు. నారుమడిలో కాండం తొలిచే పురుగు, వాటి గుడ్లు కనిపిస్తున్నాయని తెలిపారు. సస్యరక్షణ చర్యలతో పాటు, ప్రధాన మడిలో నాట్లు వేసే ముందు, నారు కొసలు తుంచి నాటు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎఒలు శంకర్, కవిత, సుష్మ పలువురు రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఎడిగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -కొవ్వూరు

వ్యవసాయ శాఖ కొవ్వూరు సహాయ సంచాలకులుగా చింతల శ్రీనివాస్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన పి.చంద్రశేఖర్ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో భీమవరం నుంచి శ్రీనివాస్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'



పాలన వదిలేసి కక్ష సాధింపులు

హక్కుల నేత బొజ్జా తారకం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ప్రముఖ న్యాయవాది దళిత అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహా మనిషి బొజ్జ తారకం అని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన 86వ జయంతిని దేవీచౌక్ వద్ద గల రత్నం ఆర్గనైజేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన వారసత్వాన్ని అందిపుచ్చుకుని, సమాజసేవకు అంకితమైన మహనీయుడు బొజ్జ తారకమని కొనియాడారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రాచర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగిన వెంటనే స్పందించి న్యాయం జరిగే వరకూ పోరాడిన మహాయోధుడు బొజ్జా తారకం అన్నారు. హైకోర్టులో అనేకమంది పేదల కోసం ఉచితంగా వాదించి గెలిపించారని గుర్తు చేశారు. నేటి దళిత, గిరిజన నాయకులు ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన నాయకులు దారా ఏసురత్నం బోయినపల్లి కరుణాకర్ చాపల చినరాజు ఉసురుమర్తి రామారావు ప్రముఖ న్యాయవాది చిడిపి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు

కడియం : దళితులపై జరిగే దాడులను ఎదిరిస్తూ, అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన అలుపెరగని దళిత ఉద్యమ రథసారథి, హక్కుల నేత బొజ్జా తారకం అని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా వెంకటరత్నరాజు అన్నారు. కడియం మండలం, పొట్టిలంకలో అంబేద్కర్ విగ్రహం వద్ద, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బొజ్జాతారకం జయింతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బొజ్జా తారకం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొజ్జా తారకం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో అంబేద్కర్ యువజన సంఘాలు ఏర్పాటు చేసి, దళితులు చేస్తున్న ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ, కోర్టులో న్యాయపోరాటం చేసేవారన్నారు. వెంకటాయ పాలెం శిరోముండనం నుంచి లక్షింపేట దళితులపై జరిగిన మారణకాండ వరకు అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. తెలంగాణాలోని కరీంనగర్ బీడీ కార్మికుల హక్కుల కోసం ఉద్యమించి, పోలీస్ థర్డ్ డిగ్రీపై అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. కారంచెడు, వెంకటాయపాలెం, చుండూరు, పదిరికుప్పం, లక్ష్మపేట దాడులపై అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రయంలో కోనాల లాజర్, గొల్లపల్లి మనోహర్, బడుగు సత్తిబాబు, నక్కా చంటిబాబు, పల్లి వీర్రాజు, నక్క అశోక్, గుమ్మడి అర్జున్, పాముల శివ, బడుగు శ్రీను, నక్క బాబీ, మేడిద హేమంత్, బడుగు గణేష్, నక్క సునీల్, వై.సురేష్, పల్లి నాని, ఆర్.సురేష్, బడుగు అభి, ఎద్దు కార్తీక్, పాముల నాని, బడుగు సతీష్, నక్క అనిబాబు తదితరులు పాల్గొన్నారు.

పొట్టిలంకలో నిర్వహించిన తారకం జయంతి సభలో పాల్గొన్న ఆర్‌పిఐ నాయకులు

తహశీల్దార్‌ను కలిసిన కూటమి నాయకులు

ప్రజాశక్తి-గోకవరం

తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పి.రామకృష్ణను కూటమి నాయకులు శుక్రవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో కూటమి నాయకులు ఇనకోటి బాపన్నదొర, వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, గౌడ మురళి, అంబటి ప్రసన్న, నాగ రమేష్, మాజీ జిల్లా కార్యదర్శి దోసపాటి సుబ్బారావు, కన్నబాబు, నక్క రామరాజు, మైపాల పాండురాజు, ఉంగరాల శివాజీ , అంబటి శ్రీను తదితరులున్నారు.

మార్కెట్ యార్డ్ ఛైర్మన్ భరత్‌కుమార్‌నికలిసిన నాయకులు

ప్రజాశక్తి-గోకవరం

జగ్గంపేట మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన కామరాజుపేట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు అడపా భరత్‌కుమార్‌ని శుక్రవారం కూటమి నాయకులు కలిశారు. శాలువాతో సత్కరించారు. బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకటరెడ్డి, నాయకులు సబ్బెళ్ళ రామారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రశాంత్ కుమార్, హాలోనెన్ కన్నబాబు, పి.బాబి తదితరల నాయకులు ఉన్నారు. .

ఎంఇఒగా రామాంజనేయులు

చాగల్లు : చాగల్లు మండల విద్యాశాఖ అధికారిగా కెవిఎస్.రామాంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నిడదవోలు జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేశానని తెలిపారు. మండలంలో అన్ని పాఠశాలల్లో పర్యటిస్తానని తెలిపారు. స్కూల్లో ఉత్తీర్ణశాతం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో అన్ని పాఠశాలల హెచ్‌ఎంలతో మాట్లాడి స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు

శిథిలావస్థలో మసకపల్లి లాకులు

- పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోని వైనం
- అధికారుల ప్రతిపాదనలు బుట్టదాఖలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

1879లో నిర్మించిన మసకపల్లి లాకులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని మసకపల్లి లాకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. గత పదేళ్లుగా ఈ లాకులకు మరమ్మతులు నోచుకోవడం లేదు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారుతున్నా...ఈ లాకుల వైపు కన్నెత్తి చూడటం లేదు. అధికారులు రూపొందించిన మరమ్మతుల ప్రతిపాదనలు బుట్టదాఖలు అవుతున్నాయి.

1879లో నిర్మించిన ఈ లాకులు ఇప్పటికీ సుమారు 2 వేల ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నాయి. లాకుల తలుపులు తుప్పు పట్టి నీటి నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో పాటుగా లాక్ గేట్లు పాతబడి పోయాయి. లాకులపైన ఉన్న రహదారికి పెద్ద రంధ్రం ఏర్పడి ప్రమాద భరితంగా మారింది. మసకపల్లి నుంచి బ్రహ్మపురి, బట్టపాలెం, పేదలంక, పిల్లంక మీదుగా తాళ్లరేవు వరకు ఉన్న వేలాది ఎకరాల ఆయకట్టు ఈ లాకులపైనే ఆధారపడి ఉన్నాయి.

2023లోనే ప్రతిపాదనలు పంపాం

మసకపల్లి లాకులు, రోడ్డు, క్వార్టర్ల మరమ్మతులకు 2023లోనే రూ.50 లక్షలతో అంచనాలు వేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశాం. రామచంద్రపురం మండలం లోని వెల్ల లాకులకు రూ.కోటి, ఎర్రపోతవరం లాకులకు రూ.కోటి అంచనాలు వేశాం. అయితే 2023 నుంచి ఇప్పటి వరకూ నిధులు మంజూరు కాకపోవడంతో మరమ్మతు పనులు చేయ లేదు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయితే మరమ్మతులు చేపడతాం. -వెలగా రామకృష్ణ, డిఇ, ఇరిగేషన్

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో తొలకరి సీజన్ ఉపందుకుంది. ఈ లాకులపై నుంచి దంగేరు, వాకాలరేవు, కోటిపల్లి, రాజు వేరు, రాయ మట్టాలకు వెళ్లే ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ లాకులపై ఉన్న రహదారి పూర్తిగా పాడై గోతులు ఏర్పడి ప్రమాదభరితంగా ఉండటంతో రాత్రి సమ యంలో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇక అప్పట్లో నిర్మించిన క్వార్టర్లు పూర్తిగా పాడై శిథిలావస్థకు చేరుకోవడంతో వీటిలో నివాసయోగ్యంగా ఉండకపోవడంతో ఇక్కడ ఎవరు నివసించడం లేదు.

అధికారుల ప్రతిపాదనలు బుట్టదాఖలు

మసకపల్లి లాకులతోపాటు, రహదారులు, సిబ్బంది క్వార్టర్ల మరమ్మతులకు 2023లో అధికారులు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి నివేదించారు. సుమారు రూ.కోటితో అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఆ ప్రతిపాదనలను గత ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తియినా నేటికీ ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగడం లేదు.

శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

మసకపల్లి లాకులు, రహదారి, క్వార్టర్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లాకుపై ఉన్న రహదారికి పడిన రంధ్రాన్ని పూడ్చి ప్రమాదాలు నివారించాలని, శిథిలావస్థలో ఉన్న క్వార్టర్లను ఆధునీకరించి ఇక్కడ సిబ్బంది నివాసం ఉండేలాగా చర్యలు చేపట్టాలని పరిసర ప్రాంతాల రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై 11 మందికి జరిమానా

ప్రజాశక్తి-తుని

తుని పట్టణంలో శుక్రవారం సిఐ ఎం.గీతా రామకృష్ణ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 11 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లుగా గుర్తించి వీరిని అరెస్ట్ చేసి తుని కోర్టుకు తరలించినట్టు తెలిపారు. ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ కోర్టు జడ్జి వీరికి ఒక్కొక్కరికి రూ.10,000 వేల చొప్పున 11 మందికి 1,10,000 కోర్టు జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు డ్రైవింగ్ చేస్తూ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని, ప్రజలకు అవగాహన కల్పించారు.

గంటల వ్యవధిలో తప్పిపోయిన మహిళ ఆచూకీ

ప్రజాశక్తి - జగ్గంపేట

గంటల వ్యవధిలోనే తప్పిపోయిన మహిళ ఆచూకీని కనుగొన్నారు జగ్గంపేట పోలీసులు. స్థానిక నెహ్రూ కాలనీకి చెందిన ఒక మహిళ ఇంటిలో వారిపై కోపగించి శుక్రవారం బయటకు వెళ్లిపోయింది. సాయంత్రం 6 గంటల సమయంలో బంధువులు జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు స్పందించి నాలుగు టీములను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఆమె ఆచూకీ కనుగొని ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రాత్రి 9 గంటలకు తల్లిదండ్రులకు అప్పగించారు.

టవర్ నిర్మాణం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ఆవాసాల మధ్య సెల్ టవర్ వద్దు

ప్రజాశక్తి - నల్లజర్ల

ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణాలను ఆపాలని సింగరాజుపాలెం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఊరి మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ పనులను ఆపాలని గ్రామస్తులు శుక్రవారం పనిప్రాంతంలో ఆందోళన చేశారు ఇక్కడ దూరంగా సెల్ టవర్ నిర్మించుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో సెల్ టవర్ పనులను అడ్డుకోగా అప్పట్లో పనులు నిలిపి వేశారని తెలిపారు. తిరిగి మరలా ఇప్పుడు అదే చోట పనులు ప్రారంభిస్తున్నారన్నారు. ఈ టవర్ పరిసర ప్రాంతాల్లోని చాలామంది గర్భిణీలు, వృద్ధులు, వివిధ రకాలైన వ్యాధులు కలవారు ఉన్నారన్నారు. వెంటనే గ్రామ కార్యదర్శి కల్పించుకొని పనులు నిలిపివేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటేష్, బోయపాటి శేషు, గడ్డె శ్రీను, దొండపాటి నాని, అనపర్తి చిన్న తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న బత్తుల వెంకట లక్ష్మి

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - సీతానగరం

వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సల అనంతరం సిఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్న బాధితునికి మంజూరైన చెక్కు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి శుక్రవారం అందించారు. బొబ్బిల్లంక గ్రామానికి చెందిన ఏలేటి సాంబశివరావుకి రూ.15వేల చెక్కును అందజేశారు. చెక్కులను అందుకున్న బాధిత కుటుంబాలు ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.


సిబ్బంది లేక వెలవెలబోతున్న పశువుల ఆసుపత్రి

సిబ్బంది లేక పాడి రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు పశువుల ఆసుపత్రిలో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నామని పాడి రైతులు చెబుతున్నారు. ఈ సందర్భంగా పాడి రైతులు గారపాటి వెంకటసుబ్బారావు, జట్టా సుబ్బారావు, ఈదుపుగంటి సత్యనారాయణ మాట్లాడారు. చాగల్లు పశువుల ఆసుపత్రికి ప్రతి రోజూ 20 నుంచి 30 వరకూ కేసులు వస్తున్నాయన్నారు. ఈ ఆసుపత్రిలో ప్రస్తుతం వెటర్నరీ డాక్టర్ ఒక్కరు మాత్రమే అన్ని పనులు నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు. ఆయన ఏదైనా మీటింగ్, లేదా అత్యవసర కేసుల నిమిత్తం బయటకు వెళ్తే ఆ రోజు ఆసుపత్రిలో సేవలు అందుబాటులో ఉండటం లేదన్నారు. సిబ్బంది లేక ఆయన వచ్చే వరకూ వేచి ఉండాల్సి వస్తుందని రైతులు తెలిపారు. మండల ఆసుపత్రికి వెటర్నరీ అసిస్టెంట్, అటెండర్, మినిస్టీరియల్ సిబ్బంది, హెల్పర్ సహా అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీరిని నియమిస్తే ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఆక్రమణల తొలగింపు.. పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టేకి గ్రామంలో సాగు భూములు ముంపునకు కారణమైన రేఖలంక మైనర్ డ్రెయిన్ ఆక్రమణలను తొలగించి పూడికతీత పనులు శుక్రవారం చేపట్టారు. ఆ శాఖ డిఇ పోచారావు, ఎఇ వీరబాబు మాట్లాడుతూ ఇటీవల కొత్తగా ఎన్నికైన నీటి సంఘాల ఛైర్మన్ ఆధ్వర్యంలో డ్రెయిన్ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేఖలంక డ్రెయిన్‌పై ఉన్న ఆక్రమణ దారులకు పంచాయతీ ద్వారా నోటీసులు అందించారన్నారు. ఈ డ్రెయిన్ వల్ల ప్రతి ఏటా సుమారు 300 ఎకరాలు పంట నీట మునిగి పాడై పోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షుడు కోసపాటి రాంబాబు, కార్యదర్శి శ్రీనివాస్, వీఆర్ఓలు, రైతులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు పెదపట్నం లంక వాసులు కొమ్ముల వెంకటలక్ష్మి మంగతాయారు కుటుంబ సభ్యులు రూ.10,116 విరాళం అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి స్వామి వారి చిత్రపటం ప్రసాదం అందజేశారన్నారు.

దాతకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న సత్యనారాయణ

మండపేటలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - మండపేట

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రజా సమస్యలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆయన నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. పలు సమస్యలపై వినతులు వచ్చాయన్నారు. అన్ని అంశాలపై సంబంధిత శాఖలతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ తెలిపారు.

కళ్యాణ మండపం ప్రారంభం

మారేడుబాక మావుళ్ళమ్మ అమ్మవారి జాతర సందర్భంగా రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం మావుళ్ళమ్మను దర్శించుకున్నారు. అనంతరం మావుళ్ళమ్మ ఆలయం వద్ద పుట్టా శ్రీనివాసరావు శ్రీలక్ష్మి దంపతులచే నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఎంఎల్ఎ జోగేశ్వరరావు ప్రారంభించారు.

పంట కాలువలో చెత్త తొలగింపు

ప్రజాశక్తి - కాట్రేనికోన

కుండలేశ్వరం పుష్కర ఘాట్ సమీపంలో బొబ్బర్లంక-పల్లంకుర్రు ప్రధాన పంట కాలువలో పేరుకుపోయిన చెత్తను శుక్రవారం తొలగించారు. కొద్ది రోజులుగా పేరుకుపోయిన చెత్తతో పాటు జంతు కళేబరాలు కూడా కాలువలో చిక్కుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో రైతులు, గ్రామస్తులు, స్నాన ఘట్టంలో స్నానాలు చేయడానికి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పరిస్థితిని గమనించిన కాట్రేనికోన మండల వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఆకాశం శ్రీనివాస్ వెంటనే స్పందించి, తన ఆధ్వర్యంలో శుక్రవారం చెత్త తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.

గాయపడిన హెడ్ కానిస్టేబుల్ స్వామికి పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రమాదంలో గాయపడిన హెడ్‌కానిస్టేబుల్‌ను ఆలమూరు మండలానికి చెందిన న్యాయవాది, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ శుక్రవారం పరామర్శించారు. వివరాలు ఇవి.. ఒక కేసు విషయమై హైదరాబాద్ వెళ్ తుండగా మార్గం మధ్యలో ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆలమూరు ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ ఛైర్మన్ మృతి చెందిన విషయం విదితమే. వారితో పాటు వెళుతున్న హెడ్ కానిస్టేబుల్ దొంగా సుబ్రహ్మణ్య స్వామి, డ్రైవర్ రమేష్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. గాయపడిన స్వామి అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్వామిని సునీల్ కుమార్ పరామర్శించారు.

లక్ష్యాలు పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో నిలపాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉద్యోగులు తమకు ఇచ్చిన లక్ష్యాలు పూర్తి చేసి మండలాన్ని మొదటి శ్రేణిలో నిలపాలని ఎంపిడిఒ జి.భవాని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆమె మాట్లాడుతూ విధులు నిర్వహించాలన్నారు. ప్రతి అంశం లో మొదటి శ్రేణి లక్ష్యంగా ముందుకు సాగుతూ, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామన్నారు. గ్రామాల వారీగా పలు శాఖల పనితీరు పరిశీలించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.సునీల్ కుమార్, మండల వ్యవసాయాధికారి ఎన్వి.సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్స్ కిట్ల పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి - కె.గంగవరం

జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బివివి.సుబ్రహ్మణ్యం, కోనసీమ జిల్లా అబ్జర్వర్ అబ్బం ఘని కె.గంగవరం మండలం లో స్టూడెంట్ కిట్ల పంపిణీ తనిఖీ నిర్వహించారు. దీంతోపాటు కోటిపల్లి హైస్కూల్ లో విద్యార్థులకి యూనిఫామ్ పంపిణీని పరిశీలించారు. పిల్లలు అందరు బ్యాగ్స్ బెల్ట్ యూనిఫామ్, షూస్, నోటుబుక్స్ టెక్స్ బుక్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అయ్యాల్లో బహిరంగ వేలం నిర్వహణ

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లి గ్రామంలో మందేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ వేణు గోపాల స్వామి దేవస్థానం నందు వెంకట కమ్ బహిరంగ వేలంపాటలు నిర్వహించారని సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి డి.సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం తాలూకు 14.71 ఎకరాల భూమికి గత ఏడాది రూ.3.56 లక్షల శిస్తు ఉండగా ఈ ఏడాది రూ.4.44 లక్షల వేలం జరిగిందని, అదనంగా రూ.88 వేల ఆదాయం పెరిగిందన్నారు. యాత్రికుల సామగ్రి భద్రపరచు క్లోక్ రూమ్‌కు గత ఏడాది రూ.1,14,500 ఉండగా ఈ సంవత్సరం రూ.1,60,500 వచ్చిందని, అనగా రూ.46 వేల అధికంగా వచ్చిందన్నారు. ఈ వేలంపాటలకు పర్యవేక్షణాధికారిగా ఎం.రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-1, ఉప్పలపాటి జనార్దన స్వామి దేవస్థానం, పొడగట్లపల్లి, మందపల్లి ఎంపిటిసి సభ్యుడు సిద్ధంశెట్టి సత్యనారాయణ, గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

దాడులకు పాల్పడితే చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్సి, ఎస్‌టిలపై అన్యాయంగా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు 2025లో రెండో త్రైమాసిక సంబంధించి కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్సి, ఎస్‌టి దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, డిఆర్ఒ రాజకుమారి, ఆర్‌డిఒలు కె.మాధవి, పి శ్రీకర్, డి.అఖిల అడిషనల్ ఎస్‌పి ప్రసాద్ డిఎస్‌పిలు, అధికారులు పాల్గొన్నారు.

పంట కాలువల వెంబడి ఆక్రమణలను గుర్తించాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో పంట కాలువల వెంబడి ఉన్న ఆక్రమణ లను గుర్తించి తొలగింపునకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని జెసి టి.నిషాంతి, జల వనరుల శాఖ ఇంజనీర్లను ఆదే శించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, జలవనరుల శాఖ ఇంజనీర్లు, మూడు రెవెన్యూ డివిజన్ల అధికా రులతో సమావేశం నిర్వ హించారు. జిల్లాలో జల వనరుల శాఖ పరిధిలో ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటి తొలగింపునకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జెసి ఆదేశించారు. ఆక్రమణ మూలంగా ఎదురవుతు న్న ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాల న్నారు. ఆర్‌డిఒలు జలవనరుల శాఖ ఇంజనీర్లు సమన్వ యంతో ఆక్రమణలు తొలగింపునకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

తారకం జయంతితో పాల్గొన్న పలు ప్రజాసంఘాల నాయకులు

పోరాట యోధుడు తారకం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు బొజ్జా తారకం అని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెనుమాల సుధీర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో శుక్రవారం పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తారకం 86వ జయంతిని శరత్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తారకం విగ్రహాలకు చిక్కురుమిల్లి చిరంజీవి, దాసరి సత్యనారాయణ , దేవరపల్లి సూర్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళ అర్పించారు. అనంతరం జరిగిన సభలో సుధీర్, మట్టా వెంకట్రావ్ ప్రసంగించారు. కార్యక్రమంలో కాశీ వీర వెంకట సత్యనారాయణ, నందికి ధనరాజు, వడ్డీ నాగేశ్వరరావు, మిమ్మిడి ధర్మారావు, బుడితి బాబు రాజేంద్ర ప్రసాద్, సంగం అప్పారావు, కాశీ బాలకృష్ణ, ధనబాలు, తారకం అభిమానులు పాల్గొన్నారు.

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రానున్న వరదల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, సమన్వయంతో పనిచేసి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వరదలు ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలు, ఏర్పాట్లు, తదితర అంశాలపై వివరించారు. కలెక్టర్ ఆదేశాలతో ఈ సమావేశం జరిగినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.రాజేంద్రప్రసాద్, ఎస్ఐ హరీష్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికను పెంచాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, డిప్యూటీ కలెక్టర్ జి.మమ్మీ సూచించారు. భీమనపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలను ఆమె శుక్రవారం సందర్శించి పాఠశాలలో హెచ్ఎం, నూతన సత్యనారాయణ ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. బడి మానిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అనిమియాను అనుసం ధానం చేసుకొని అంగన్‌వాడీ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పాఠశాల ల్లో ఆహారం తాగునీరు వ్యక్తిగత పరిశు భ్రత ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. విద్య కోసం ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రోత్సాహకాలను ప్రజలకు వివరించాల న్నారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి నిర్వాహకులకు ఉపాధ్యాయులకు పలు ప్రత్యేక సూచనలు ఇచ్చారు.ఆమె వెంట సమగ్ర శిక్ష బాలిక సంరక్షణ ఎపిఒ,ఎంఇఓ భీమారావు ఉన్నారు.

వేధింపులపై కౌన్సిల్ సమావేశంలో ఖండన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఐదిల్లో వచ్చే మహిళా ఉద్యోగులను వేధిస్తున్న కౌన్సిలర్ భర్త దుర్మార్గపు చర్యలను నగర పంచాయతీ వైస్ ఛైర్‌పర్సన్ రెడ్డి హేమ సుందరి ఖండించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ హాలు నందు శుక్రవారం ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. వైస్ ఛైర్మన్ హేమ సుందరి సాధారణ ఐదిల్లో భాగంగా నగర పంచాయతీకి ఐదిల్లో వచ్చే మహిళా ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న కౌన్సిలర్ భర్త దుశ్చర్యలు సభ్య సమాజానికి సిగ్గు చేటని, సంఘటనను ఖండిస్తున్నామని అధికార వైసిపి మహిళా కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు బదులు శ్రీవాణి కౌన్సిల్‌లో లేవనెత్తారు. దీనిపై ఛైర్మన్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జరుగుతున్న దుర్మార్గపు సంఘటనను అందరూ ఖండించాల్సిందేనని, విషయాన్ని ఎంఎల్ఎ దృష్టికి తీసుకువెళ్లి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. దీనికి సభ్యులంతా సహకరించాలని కోరారు. వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని గత సమావేశంలో హామీ ఇచ్చిన నేటికీ ఏ ఒక్క వార్డులోనూ శానిటేషన్ చర్యలు చేపట్టకపోవడంపై ఫ్లోర్ లీడర్ బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కమిషనర్ వివరణ ఇస్తూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐదిల్ కాగా ఇన్‌ఛార్జ్ బాధ్యతలు 6వ సచివాలయం శానిటరీ సెక్రెటరీ రాజేష్ బాధ్యతలు అప్పగించామన్నారు. బడ్జెట్ కొరత ఉందని తెలపగా, దీనిపై ఫ్లోర్ లీడర్ అత్యవసర నిధులు నుంచి కొనుగోలు చేసి శానిటేషన్ నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో తహశీల్దార్ సుభాష్, ఐసిడిఎస్ సిడిపిఒ నిహారిక తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఇజిఎస్ పనులకు సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం పరిషత్ కార్యాలయం వద్ద 2024-25 లో జరిగిన ఉపాధి హామీ చట్టం పనులకు శుక్రవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. మొత్తం రూ. 12.85 కోట్లతో చేపట్టిన పనులకు ఆయా గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీ వివరాలను ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో చదివి వినిపించారు. డ్వామా పీడీ వి.మధుసూదన రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిడి ఎ.సత్యనారాయణ, టెక్నికల్ మేనేజర్ కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షునిగా రమేష్ ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి డాక్టర్ కెబి.సామ్రాట్ మధు, కో ఇన్‌ఛార్జి దాన్ సూరి, జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు సవరపు భైరవ మూర్తి సారధ్యంలో ఆకుమర్తి రమేష్‌ను అమలాపురం నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులుగా శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం మండలం, అల్లవరం మండలం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు, మూడు మండలాలు యువసేన అధ్యక్షులు ఏకాభిప్రాయంతో అమలాపురం నియోజకవర్గ కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుమర్తి మోహన్, నియోజకవర్గ యమ్‌ఎస్‌పి అధ్యక్షుడు మంద రామకృష్ణ, అమలాపురం రూరల్ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మట్టపర్తి సత్తిబాబు, ఉప్పలగుప్తం మండలం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు, అల్లవరం మండలం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ముమ్మిడివరం: నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తిల్లమ్మ చెరువుపేటలో శుక్రవారం ఐక్యవేదిక అధ్యక్షులు చిక్కాల జిల్లా ఎంఆర్‌పిఎస్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సామ్రాట్ మధు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జూలై 7న జరిగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మండల ఎంఆర్‌పిఎస్ గౌరవ అధ్యక్షుని మరియు సలహాదారుగా ఐతపల్లి ఎలీషా, అధ్యక్షునిగా లంక వర ప్రసాద్, ఎంఎస్‌పి మండల అధ్యక్షునిగా చెల్లి సురేష్, ఎంఎస్ఎఫ్ గౌరవ అధ్యక్షునిగా పెదపూడి రత్నరాజు, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షునిగా మిమ్మిడివరపు వరలక్ష్మి, ఎంఎస్ఎస్ యువసేన మండల అధ్యక్షుడిగా అయినవిల్లి వీరభద్రం, సత్తాల వంశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సత్తిరాజుకు డాక్టర్ శ్రీకాంత్ పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న మాజీ సహకార సొసైటీ అధ్యక్షులు శిరంగు సత్తిరాజును అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పరామర్శించారు. భీమనపల్లి పంచాయతీ సూదాపాలెం లోని సత్తిరాజు నివాసంలో శుక్రవారం సత్తిరాజును డాక్టర్ శ్రీకాంత్ పరామర్శించారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జున్నూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింటు యడగాని శ్రీహరి, S/o. ధర్మారావు, డో.నెం. 24-12-154, 0/8 Lane, నల్లచెరువు, గుంటూరు జిల్లా వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం,

నా క్లయింటు మరియు వారి కుటుంబ సభ్యుల యొక్క ఒరిజినల్ క్రయ దస్తావేజు నెం. 4853/1955, Dt. 7-12-1955, రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన దస్తావేజు ది. 10-6-2025వ తేదీన నా క్లయింటు తన యొక్క ఆస్తిని చూడటానికి వచ్చి తిరిగి వెళ్ళుచుండగా రాజమండ్రి ప్రకాష్‌నగర్ సెంటర్‌లో పడిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. కనుక పై తెలిపిన దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవల సిందిగా కోరుచున్నాము.

బి.ప్రభాకరరావు
అడ్వకేట్
డో.నెం. 44-17-17/1
అన్నపూర్ణమ్మపేట, రాజమండ్రి
సెల్: 9440916878

కోర్టు నోటీసు
మహారాజశ్రీ గౌరవ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.319/2024 IN
O.S.No. 200/2024
BETWEEN:

పడాల సత్యనారాయణ రెడ్డి, S/o. మునిరెడ్డి, 64సం., R/o. D.No.5-105/A, పందలపాక గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
...వాది (PLAINTIFF/PETITIONER)
AND

1. సిరివరపు సురేష్ కుమార్, S/o. లేట్ అప్పారావు, బిజినెస్ R/o. D.No. 4-118, కొమరిపాలెం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2. సిరివరపు ప్రసన్న లక్ష్మి, W/o. సురేష్ కుమార్, గృహిణి, R/O. D.No. 4-118, కొమరిపాలెం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
...ప్రతివాదులు (DEFENDANTS/RESPONDENTS)

పై నెంబర్ దావాలో వాది/పిటిషనర్ మహారాజశ్రీ గౌరవ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో వాది గాపీ పై సివిల్ సూట్ I.A.No.319/2024 IN O.S. No. 200 / 2024 దావా/వ్యాజ్యం దాఖలు చేసియున్నారు. సదరు వ్యాజ్యం లో కోర్ట్ వారు పైన వివరించిన వివాదముపై అనేక ప్రయత్నములు చేసినప్పటికీ ద్వారాను కోర్టు ద్వారాను సమన్లు పంపబడినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా కోర్టు సమన్లు తీసుకోకుండా తప్పించుకుంటున్నారు. కావున మీరు ది. గం॥ 11-07-2025 నా ఉదయం గం॥ 10.30 నిలకు సదరు పైన వివరించిన కోర్టు నందు మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని హాజరు కావలెను లేని యెడల కోర్టు వారు మీ పరోక్షంగా వ్యాజ్యం తీర్మానించెదరు.
(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
జె.నాగేశ్వరరావు
అనపర్తి వాది తరుపు న్యాయవాది
తేది. 26-06-2025 సెల్: 8074054030

In the Court of the Prl. Senior Civil Judge at Rajamahendravaram
I.P. No. 15/2025
In the Court of the Vacation Civil Judge, Rajamahendravaram
I.P. No. 2/2025

Between:
Chintala Rajesh, S/o. Rangarao, aged 41 years, R/o. Flat No. 102, D.No. 72-10-17, Sprint Ananya Apartments, Lalacheruvu, Subbarao nagar, Rajamahendravaram Urban, E.G.Dist., - 533101. ...Petitioner

AND

1. The Aditya Birla Capital, rep. by its Credit Manager, Rowthumansion, Danavaipeta, Rajahmundry - 533103, E.G.Dist.,
2. The (Flexloans) Epimoney Private Limited, rep. by its Credit Manager, Office Address: 7th Floor, South Annexe, Tower 2, One World Centre, 841, Senapati Bapat Marg, Lower Parel, Mumbai - 400013.
3. Piramal Capital & Housing Finance Limited, rep. by its Credit Manager (PCHF4, 1674P, Surya Prime 36, 10/25/1 & 36/12, stadium Rd, Near Sabbarapu Street, Innespeta, Rajamahendravaram, Andhra Pradesh 533101.
4. Tata Capital Housing Finance Limited, rep. by its Credit Manager, Door No. 86-1-9, 2nd Floor, B Square, Plot No. 36, J.N.Road, Rajahmundry 533101.
5. IIFL Finance Limited, rep. by its Credit Manager, Door No. 46-9-2, 2nd Floor, Bypass Road, Jampeta, Rajahmundry - 533103.
6. The Bajaj Finserv, rep. by its Credit Manager, Beside of Canara Bank, Innespeta Branch, Innespeta, Routhu Mansion, beside land, Rajahmundry - 533101.
7. The In-charge, Credit Card Division, HDFC bank, D.No. 73-133/1, AVA Road, Rajahmundry 533101.
8. Sr Mohammad Abdul Sattar, S/o. Mohammad Hazi Abdul Waheb, aged 41, D.No. 3-95, Near Sivalayam temple, Nidamarru Mandalam, Kovvidi, W.G.Dist.,
9. Smt. Koosetti Lakshmi, W/o. Ramayya, aged 39, D.No. 72-40-2, Narayanapuram, Lalacheruvu, Rajamahendravaram - 533101.
10. Smt. Rongala Rajeswari, W/o. Ravikiran, aged 35, D.No. 72-38-4, Near Narayanapuram Park, Lalacheruvu, Rajamahendravaram - 533101.
11. Darapureddy Anand Kumar, S/o. Nageswara Rao, Aged 39, D.No. 6-2-129/5, Flat No. 203, 2nd Floor, Pawan Teja Residency, Surya College Road, Jangareddygudem - 534447.
12. Darapureddy Narendrababu, S/o. Nageswara Rao, aged 37, D.No. 6-2-129/5, Flat No. 203, 2nd Floor, Pawan Teja Residency, Surya College Road, Jangareddygudem - 534447.
...Respondents

పై గ్రంథములో పిటీషనర్/ దివాలా తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాలాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్లకు గాని, ఎవరికైనా గాని పై గ్రంథములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది. 10-7-2025వ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 నిలకు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలిపినచో వాటిని వినబడును. లేని యెడల తగు ఉత్తర్వులు ఇవ్వబడును. కావున ఎల్లరకు తెలియచేయడమైనది.

వి.నటరాజేశ్వరరావు
శ్రీమతి పి.రజని
రాజమండ్రి అడ్వకేట్స్, పిటీషనర్
27-6-2025 సెల్: 8886640023